




# ఈకాలం వార్త
THE HONEST TELUGU DAILY








గురువారం 16- 04 - 2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :168 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల


# ఈ 9 పనులు చేస్తామని మాటివ్వండి

ఈకాలం హైదరాబాద్

## అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం.

వికసిత్ కర్ణాటక కోసం మీరంతా నాకు వాటిపై ప్రమాణం చేయండి. ఈ ప్రమాణాలను శ్రద్ధగా, నిజాయతీగా పాటిస్తే కర్ణాటకతో పాటు దేశ అభివృద్ధి వేగంగా జరుగుతుంది" అని మోదీ వెల్లడించారు. ప్రధాని అడిగిన హామీలు ఏంటంటే..

నీళ్లను వృథా చేయకుండా పొదుపుగా వాడదాం.
పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటిద్దాం
'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీయతను చాటి చెబుదాం.
జాతీయ పర్యావరణ రంగాన్ని అభివృద్ధి చేద్దాం.
రసాయనాలు లేకుండా పంట సాగు చేద్దాం.
ఆహారంలో మిల్లెట్స్‌ని భాగం చేసుకుందాం.
నూనె పదార్థాలను పూర్తిగా తగ్గిద్దాం.
ఫిట్‌గా, బరువుని అదుపులో ఉంచుతూ, ప్రకృతికి సేవ చేద్దాం

ఇక, ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు.



# డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా ఓటేస్తాం

ఈకాలం హైదరాబాద్

మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. ఖర్గే నివాసంలో నిర్వహించిన ఇండియా కూటమి నేతల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.



## ఈ నెల 20న సీఎం రేవంత్ కాళేశ్వరం పర్యటన

ఈకాలం హైదరాబాద్



హైదరాబాద్: ఈ నెల 20న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించనున్నారు. అనంతరం సరస్వతి నది అంత్య పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షించనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి శ్రీధర్‌బాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## మూడేళ్ల క్రితమే అభిప్రాయం చెప్పాం.. అందులో మార్పు లేదు



ఈకాలం హైదరాబాద్

## రానున్న మూడ్రోజులు పెరగనున్న ఉష్ణోగ్రతలు..





ఆదిత్య కందెస్కర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ రవాణ, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా ఆదిలాబాద్ పట్టణంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేసవిలో జనాల దాహం తీరుస్తున్న కందేస్కర్ సొసైటీని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, కందెస్కర్ సొసైటీ చైర్మన్ ఆదిత్య కందేస్కర్, డీవైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, కొమ్ము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారుల దాహం తీర్చేందుకు స్టేడియంలో చలివేంద్రం ఏర్పాటు..

ఈకాలం హైదరాబాద్

# ప్రారంభించిన మంత్రి!





# తిరుమలనగర్ కాలనీలో కమిషనర్ పర్యటన

- పెండింగ్ సమస్యల పరిష్కారానికి హామీ..
- కాలనీ అభివృద్ధిపై అధికారులతో పాదయాత్ర...
- కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

ఈకాలం ఆదిలాబాద్

మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, నాచారం డిప్యూటీ కమిషనర్ నిత్యానందం బుధవారం హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు పిలుపునిస్తూ..జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, ఎంటమాలజీ, ఇతర విభాగాల అధికారులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహించి, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, సెక్రెటరీ అమరేంద్రబాబు నేతృత్వంలోని కమిటీ



సభ్యులు అధికారులకు ఘనస్వాగతం పలికారు. కాలనీలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు,ఇతర మౌలిక వసతుల గురించి కమిషనర్ కు వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీడీ దాస్, కర్ణాకర్, శివ ప్రసాద్, నారాయణ, కృష్ణ మోహన్, సదానందం, శేఖర్, మురళి, రమణ గుప్తా, లక్ష్మణ్ గుప్త తదితరులు పాల్గొని అధికారులకు తమ ఇబ్బందులను వివరించారు. ప్రజల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, కాలనీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్ద, అపార్ట్మెంట్ ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా కాలనీని స్వచ్ఛంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటి ముందు లేదా అపార్ట్మెంట్ల ముందు నిర్మించే ర్యాంప్స్ రోడ్డుకు సమానంగా ఉండాలని, లేనిపక్షంలో డ్రైనేజీ ప్రవాహానికి మరియు రాకపోకలకు ఆటంకం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎంటమాలజీ విభాగం వారు దోమల నివారణ చర్యలను సమీక్షించారు. ప్రజల ఇబ్బందులను త్వరలోనే పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.

# ఎన్‌ఎస్ కె కె పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

ఈకాలం ఆదిలాబాద్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ పరిధిలో గల ఎన్ ఎస్ కె కె పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని స్పాట్ వాల్యువేషన్ సెంటర్ ను బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్,ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పాల్గొన్నారు. తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ మూల్యాంకన ప్రక్రియ జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు, ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, సమాధాన పత్రాల దిద్దుబాటులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎండ తీవ్రత దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు అవసరమైన తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కూలర్లు వంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులోగా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేసి, ఫలితాల విడుదలకు సహకరించాలని కోరారు. వాల్యుయేషన్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, అనధికార వ్యక్తులు లోపలికి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో స్పాట్



క్యాంప్ ఆఫీసర్లు, సహాయక సిబ్బంది, విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ కార్తీ పీపుల్స్ ఫౌండేషన్ ..వీరు చేసే సేవ కార్యక్రమాలకు చేతులెత్తి మొక్కాల్సిందే...

ఈకాలం ఆదిలాబాద్

ప్రశాంత్ కార్తీ పీపుల్స్ ఫౌండేషన్ ను స్థాపించి అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అదేవిధంగా మేడ్చల్



జిల్లా కాప్రా మండల పరిధిలోని శ్రీశ్రీ నగర్ కాలనీలో గత ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్య ఎదుర్కొంటున్న అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి సహాయం అందకపోవడంతో నిరాశతో విసుగెత్తిన కాలనీవాసులు, ఈ విషయాన్ని కాలనీ ప్రజలు ప్రశాంత్ కార్తీక్ పీపుల్స్ ఫౌండేషన్ చైర్మన్ ప్రశాంత్ ను మొర పెట్టుకోవడంతో వెంటనే స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ నీటి సమస్యను ఎదుర్కొంటున్నటువంటి ప్రజలకు తోడుగా అండగా ఉంటానని ప్రశాంత్ కార్తీ తన వంతు సహాయంగా అప్పటికప్పుడు సమాచారం తెలుసుకున్న వెంటనే అన్న విధంగా అక్కడే శ్రీశ్రీ నగర్ కాలనీలో తక్షణమే బోర్ వేయించడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ప్రశాంత్ మాట్లాడుతూ సామాజిక సేవలో పీపుల్స్ ఫౌండేషన్ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సామాజిక సేవతో పాటు పేదవారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం కాలనీ ప్రజలు ఆనందభాష్పాలతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పీపుల్స్ ఫౌండేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, నరేష్ రెడ్డి, మధు గౌడ్, అనిల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ మెడికల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా డా.పి.నాగేష్

ఈకాలం ఆదిలాబాద్

టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం జనరల్ సెక్రటరీగా డా. పి నాగేష్ నియామకమయ్యారు. హైదరాబాదులో బుధవారం టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ యం.రాజీవ్, డా.పి.నాగేష్ కు నియామకపత్రాన్ని అందించారు.

# సబ్ స్టేషన్ల నిర్మాణాలకు భూమిపూజ చేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

ఈకాలం ఆదిలాబాద్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సుమారు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ సబ్ స్టేషన్ల సంఖ్య పెంచడం ద్వారా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అడిగిన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. గండుగులపల్లి గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామని, గిరిజన నియోజకవర్గాలకు అదనంగా మరో వెయ్యి ఇళ్లను కేటాయించినట్లు





చెప్పారు. అలాగే, అరణ్య హక్కుల చట్టం (ఆర్ఓఎఫ్ఆర్) కింద పట్టాలు పొందిన గిరిజన రైతులకు విద్యుత్ అందుబాటులో లేని ప్రాంతాల్లో "ఇందిరా సౌర జల వికాసం" పథకం ద్వారా సోలార్ విద్యుత్‌తో పాటు బోర్లు, లింకులర్లు, వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పేద కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్‌తో "ఇందిరమ్మ జీవిత భీమా" పథకాన్ని ఈ ఏడాది జూన్ 2న ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల కోసం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. రాష్ట్రంలో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్" నిర్మాణం చేపడుతున్నామని, ఒక్కో పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు వివరించారు. అశ్వారావుపేటలో నిర్మించనున్న పాఠశాల భూమిపూజకు స్వయంగా హాజరవుతానని తెలిపారు. అలాగే అశ్వారావుపేటకు నూతన విద్యుత్ డివిజనల్ కార్యాలయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి, విద్యుత్ శాఖ అధికారి వరుణ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ శోభాయాత్ర

- ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ , యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి జండా ఊపి ప్రారంభమ్
- అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే దిశగా యువతరం ముందుకు రావాలని పిలుపు
- భారీ సంఖ్యలో పాల్గొన్న ఎల్లమ్మ బండ యువత

ఈకాలం ఆదిలాబాద్

ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరుడు రాజు ఆధ్వర్యంలో ఎల్లమ్మబండలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ శోభాయాత్ర వైభవ్వేతంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి శోభాయాత్రను ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ యువనేత దొడ్ల రామకృష్ణ





గౌడ్ తో కలిసి జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి రాజ్యాంగ సవరణలను విశ్లేషించి మన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి భారతదేశ యువతకు ఆదర్శంగా ఉన్నారని ఆయన ఆశయాలను కొనసాగించే దిశగా యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎల్లమ్మ బండ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారి రైతు అవగాహన సదస్సు

- రైతు సంక్షేమమే లక్ష్యం
- రైతును రాజును చేయడమే ధ్యేయం
- షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్

ఈకాలం ఆదిలాబాద్

రైతుల ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారమే ధ్యేయంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. బుధవారం నాడు స్థానిక ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ సదస్సుకు గజ్వేల్ పరిసర ప్రాంతానికి చెందిన సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని రైతులపై తాము నిర్వహించిన సమగ్ర సర్వే వివరాలను వెల్లడించారు. సాగులో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులను గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సంస్థ శాస్త్రవేత్తలు, నిపుణుల బృందం నేరుగా క్షేత్రస్థాయిలోకి వచ్చి రైతులతో ముఖాముఖి నిర్వహించింది. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ కీలక నిర్ణయాలు తీసుకుంది. నిపుణుల పర్యవేక్షణలో ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించి, భూసారానికి తగిన సూచనలు చేయడ, విత్తనం వేసినప్పటి నుండి కోత వరకు పంటలపై శాస్త్రవేత్తల సలహాలు, సేవలు, రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటిని పొందే మార్గదర్శకత్వం అందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన రైతులు



మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ నిర్వహణ బృందం, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రతినిధులు, విపి.బాబురావు, ఏవిపి. భిక్షమయ్య, ఏజీఎం టీ. రాజశేఖర్, జీఎం మార్కెటింగ్ శశిధర్, ఏఆర్ఎమ్ సలీం, విపి.విజయక్రిష్ణ, ఏఎస్ఎం. అశోక్, ఆర్ అండ్ డి హెడ్ ప్రశాంత్ హరి, జీఎం సర్వీస్ శివ సాగర్, మార్కెటింగ్ మేనేజర్ శివ తేజేశ్వర్ రెడ్డి, రామక్రిష్ణ, ఎస్ఓ లు నర్సింలు, చంద్రమౌళి, కంపెనీ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్యనారాయణ సేవ సమతి సమక్షంలో చలివేంద్రములు ఏర్పాటు

-చలివేంద్రములను ప్రారంభంభిచిన అనిల్ కుమార్ యాదవ్
-రక్త దానం ఎంత ముఖ్యమో, నీటి దానం అంతే ముఖ్యము

ఈకాలం ఆదిలాబాద్




శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పలు ఏరియాలో సత్యనారాయణ సేవ సమతి సమక్షంలో చలివేంద్రములు ఏర్పాటు చేయడం జరిగింది. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రక్తదానం ఎంత ముఖ్యమో, నీటి దానం కూడా అంతే ముఖ్యమని చెప్పుకొచ్చారు, దారిన పోయే వాళ్లు చిన్న వ్యాపారస్తులు, రాపిడో, స్విగ్గి ఇల రోజు వారి పనులు చేసుకునే వారికీ అందుబాటులో ఉండాలి అనేది ఏ మా ప్రధమ లక్ష్యం అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో అజామ్,మహేందర్,ఇమ్రాన్, సాయి, వినయ్, రోహిత్, నాగరాజు, లావణ, విజయ్, ఆకాష్ తదితరులు పాలుగోన్నారు.

# రహదారి భద్రత మన బాధ్యత!














- నిబంధనలు పాటిద్దాం
- రవాణశాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆదిలాబాద్‌లో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం
- విద్యార్థులతో భారీ మానవహారం.. బైక్ ర్యాలీ

**ఈకాలం, ఆదిలాబాద్**

రహదారి నిబంధనలు పాటించడం కేవలం చట్టం కోసం కాదని, అది మన ప్రాణాలకు రక్షణ కవచమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సామాజిక భాధ్యతగా వాహన ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలను కాపాడుకుందామని పిలుపు నిచ్చారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన అరైవ్ అలైవ్, రహదారి భద్రత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలపై సమాజంలో అవగాహనా పెంపొందించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు. దేశంలో సహజ మరణాల కంటే, రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న వారే ఎక్కువగా ఉండటం అత్యంత ఆవేదన కలిగించే అంశమని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారించిందని మంత్రి వివరించారు.
ప్రజల్లో అవగాహన కల్పించడం, రహదారుల నిర్మాణం, లోపాల సవరణ, నిబంధనలు కఠినంగా అమలు చేయడం, ప్రమాదం జరిగిన వెంటనే వైద్యం అందించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు గల వారు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ ప్రయాణం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమని వ్యాఖ్యానించారు.స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. యువత వేగాన్ని నియంత్రించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ఆత్మహత్యతో సమానమని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే పోలీసు, రవాణా శాఖల కృషి ఫలిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు స్టేడియం మైదానంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రి 'హెల్మెట్ - సేవ్ లైవ్స్' ఆకారంలో భారీ మానవహారాన్ని నిర్వహించారు. విద్యార్థులు రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. అనంతరం యువతకు లెర్నింగ్ లైసెన్స్‌లను, డ్రైవర్లకు ఉచితంగా కళ్లద్దాలను మంత్రి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని మంత్రి ప్రారంభించడమే కాకుండా, స్వయంగా పాల్గొని ఉత్సాహపరిచారు.అనంతరం అంబెడ్కర్ చౌక్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని వాహనదారులకు హెల్మెట్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, జిల్లా ఇంచార్జి కలెక్టర్ యువరాజు మర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పి. రవీందర్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కె. హరీంద్ర కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు..

**ఈకాలం ఆదిలాబాద్**

మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలో 'సంఘటన్ సృజన్ అభియాన్ ' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ కోసం ఏఐసీసీ 'సంఘటన్ సృజన్ అభియాన్ ' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది..మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎంపికకై ఏఐసీసీ పరిశీలకులు (అబ్జర్వర్ ఎ.ఐ.సి.సి.)గా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నియమితులయ్యారు.డీసీసీ ప్రెసిడెంట్ ఎంపిక ప్రక్రియలో భాగంగా బుధవారం సాంగ్లీ జిల్లాకు చేరుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు స్థానిక జిల్లా నాయకులు, కార్యకర్తలు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభమయిందని. పార్టీ బలోపేతం కోసం పాటుపడే వ్యక్తిని అధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.డీసీసీ అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా,నాయకుల, కార్యకర్తల యొక్క అభిప్రాయాలను మరియు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని సహకరించాలని కోరారు.స్థానిక నాయకుల, కార్యకర్తల యొక్క అభిప్రాయాలను అధిష్టానానికి పంపి డీసీసీ పదవికి సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు.పార్టీ అధిష్టానం డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ నాయకత్వాన్ని కార్యకర్తల ద్వారానే ఎంపిక చేయడం, పార్టీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఒక మంచి ప్రక్రియ అని అన్నారు.ఈ విధానం ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వాన్ని కార్యకర్తల అభిప్రాయాల ఆధారంగా



ఎంపిక చేయడం వల్ల పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత బలపడటానికి దోహదం చేస్తుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం అభ్యర్థులకు దరఖాస్తు పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీ ప్రణితి షిండే ఎంపీ విశాల్ పాటిల్ మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యే విశ్వజిత్ కదమ్ పూణే మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే దీప్తి చవాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలపై ధర్మావిద్యాలయ విద్యార్థిని స్వరం..



**ఈకాలం ఆదిలాబాద్**

డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని ధర్మ విద్యాలయానికి చెందిన విద్యార్థిని ఎన్. వేదా రెడ్డి అంబేద్కర్ చౌక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఆశయాలపై ప్రసంగించారు. "విద్యే మార్పుకు మార్గం" అని అందరికీ గుర్తు చేస్తూ, అందరికీ విద్య కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆమెను అభినందించారు.

## ఉప్పరపల్లి గ్రామైక్య సంఘం ఆర్థిక భరోసా

- 3500 రూపాయల సహాయం అందజేత...

**ఈకాలం ఆదిలాబాద్**

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో పుట్టేడు దుఃఖములో ఉన్న అనాధ బాలికలకు మేము సైతం అని ముందుకు వచ్చిన మహిళ సంఘ సభ్యులు.నాడు తల్లిని నేడు తండ్రిని కోల్పోయిన రమ్య, సింధు లను పరామర్శించిన శ్రీలక్ష్మి గ్రామైక్య సంఘం సభ్యులు చిన్నప్పుడే తల్లిని ఇప్పుడు తండ్రిని కోల్పోయిన రమ్య సింధూలను పరామర్శించి మా వంతు సహాయంగా మీ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కింద ?3,500 రూపాయలను ఇచ్చి మీకు ఎల్లవేళలా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షురాలు సంగెం భాగ్యలక్ష్మి, కార్యదర్శి దొమ్మటి సృజన కోశాధికారి పోలాటి రజిత సహాయ కార్యదర్శి ఎస్కె నూర్జహాన్ గ్రామ సంఘం సభ్యులు చింతకింద అరుణ,రాళ్ల బండి విమల, ఈర్ల ఉపేంద్ర మరియు వివోఏ ఆరెల్లి శ్యాంసుందర్ గార్లు పాల్గొనడం జరిగింది.



# రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

ఈకాలం ఆదిలాబాద్



ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులు వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు... ఈ కార్యక్రమంలో పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్ , ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు , అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ , వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీడీవో అప్పారావు , సీఐ నాగరాజు రెడ్డి , స్టేషన్ హౌస్ ఆఫీసర్ యయాతి రాజు తదితరులు పాల్గొన్నారు...

# 33 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు హోంగార్డ్ మండ శ్రీధర్‌కు సన్మానం సీపీ గౌస్ ఆలం

ఈకాలం ఆదిలాబాద్



కరీంనగర్ పోలీసు శాఖలో హోంగార్డుగా 33 సంవత్సరాలు నిబద్ధతతో సేవలందించిన మండ శ్రీధర్ పదవీ విరమణ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై శ్రీధర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా గౌస్ ఆలం మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలోని హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన శ్రీధర్ తన సుదీర్ఘ సేవాకాలంలో అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సహకారం అమూల్యమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం శ్రీధర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అధికారులు, సిబ్బంది సమక్షంలో శ్రీధర్‌కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. సేవాకాలంలో క్రమశిక్షణ, సహచరులతో స్నేహపూర్వక వైఖరితో నిలిచిన ఆయనను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీ (ఏఆర్) ప్రతాప్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి





ఈకాలం ఆదిలాబాద్

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముక్కట్రావుపేట గ్రామానికి చెందిన అంకతి పెద్ద కోటయ్య, 65 సంలు, అనునతడు ప్రమాదవశాత్తు కప్పారావుపేట చెరువులో పడి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అంకతి పెద్దకోటయ్య తన గ్రామంలో కూలీ పనులు చేసుకొని జీవిస్తాడు అని తేది: 14-04-2026 రోజున ఉదయం 08:00 గంటలకు పెద్ద కోటయ్య, ఇంటి నుంచి పశువులు మేపడానికి వెళ్లి, అట్టి పశువులు కప్పారావుపేట గ్రామా శివారులో గల చెరువులోకి పోగా, వాటిని బయటకి తోలడానికి పెద్ద కోటయ్య చెరువులోకి దిగగా, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించినాడని, అతని కొడుకు అంకతీ రవి ఇచ్చిన ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు లో భాగంగా మృతుడు చనిపోయిన స్థలాన్ని సందర్శించి, మృతుడి శవాన్ని చెరువులోంచి బయటకు తీపించి అక్కడే శవ పంచనామా నిర్వహించి ఆ తర్వాత మృతుడి శవం కు పోస్ట్ మార్టం నిమ్మితం ప్రభుత్వ ఆసుపత్రి, జగిత్యాల కు తరలించిటం జరిగిందని మృతుడు పశువులు మేపే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయాడు అని కేసు దర్యాప్తు కొనసాగుతుందని ఎస్సై తెలిపారు

# పోషణ పక్వాడ పై సర్పంచ్ దోరిశెట్టి మల్లేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

ఈకాలం ఆదిలాబాద్

జగిత్యాల జిల్లా వెలుగటూరు మండలం రాజక్క పల్లె గ్రామంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ స్వప్న ఆధ్వర్యంలో వెల్గటూర్ వన్ సెక్టర్ పరిధిలోని అంగనవాడి సెంటర్లో పిల్లలకి పోషక విలువలతో కూడిన పోషణ పక్వాడ కార్యక్రమం వెల్గటూర్ వన్ సెక్టర్ పరిధిలోని రాజక్క పల్లి అంగన్వాడి సెంటర్ లో నిర్వహించగా ఈ కార్యక్రమం కు సర్పంచ్ దొరిశెట్టి మల్లేష్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ , పిల్లలను చిన్న వయస్సు నుంచే మంచి విలువలతో పెంచి, వారికి ఉత్తమ విద్యను అందించాలని సూచించారు. పిల్లలు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించేలా ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి అభివృద్ధికి సహకరించాలని



ఆయన సూచించారు. పోషణలో భాగంగా, జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న మాట్లాడుతూ, ఆరు సంవత్సరాల లోపు పిల్లల మెదడు సుమారు 80 శాతం వరకు అభివృద్ధి చెందుతుందని, ఈ కీలక దశలో పిల్లలకు పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం అందించడం అత్యంత అవసరమని తెలిపారు. అలాగే, సరైన సమయంలో పిల్లల వయసుకు తగిన బరువు, ఎత్తు పెరుగుదల జరుగుతున్నాయా లేదా, అలాగే సరైన సమయంలో నడవడం, మాట్లాడడం, పరుగెత్తడం వంటి అభివృద్ధి మైలురాళ్లు సాధిస్తున్నారా లేదా అనే విషయాలను తల్లిదండ్రులు తప్పకుండా గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రవంతి, గ్రామ పాలక మండలి సభ్యులు బొడ్డు రమేష్, బోడకుంటి తిరుపతి, బోడకుంటి పోచయ్య, కొల్లూరి జితేందర్ , అంగన్వాడి టీచర్ దోరిశెట్టి తిరుమల, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గంగరాజు సార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వెల్గటూర్ మండల కేంద్రంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలు

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**

ఈకాలం ఆదిలాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతోత్సవాలని పురస్కరించుకొని మంగళవారం జగిత్యాల జిల్లా వెలగటూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ రేగుంట నరసయ్య (గడ్డం) ఆధ్వర్యంలో ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపి వంశీకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భారత రాజ్యాంగ రచన ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు గౌరవం కల్పించడమే కాకుండా భారత దేశాన్ని ఒక శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దక్కుతుందని తెలిపారు సమాజంలోని అసమానతలు తొలగించేందుకు యువత ఆయన మార్గాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు ఈ జయంతి కార్యక్రమాలకు మండలంలోని పలు గ్రామాల సర్పంచులు అన్ని పార్టీల నాయకులు హాజరు కాగా ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం ఏఎంసీ చైర్మన్ గొల్ల తిరుపతి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ రచనతో నేడు మనం ఆయన చూపిన బాటలో నడుస్తున్నామని అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు నడవాలని తెలిపారు అనంతరం మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడని భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ఎనలేని కీర్తి గడిచాడని ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే మనం ఈనాడు అనుభవిస్తున్న పదవులని ఉద్యోగాలని ఏదైనా ఆ మహానుభావుడు చూపిన మార్గంలో మనం నడుస్తున్నామని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి చేసిన సేవలు కొనియాడారు తదనంతరం అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ రేగుంట నరసయ్య



మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో యువత ముందుకెళ్లాలని రాజ్యాంగ రచనతో అంబేద్కర్ వినలేని కీర్తి గడించారని అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ నక్క సురేష్ దావుల శశి మల్లేష్ వివిధ హోదాల నాయకులు అంబేద్కర్ సంఘ నాయకులు అంబేద్కర్ జయంతోత్సవాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**- ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు నియోజకవర్గానికి డివిజనల్ కార్యాలయం మంజూరు**

ఈకాలం ఆదిలాబాద్

అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో గల దమ్మపేట మండలంలో జగ్గారం, మల్లారం గ్రామాల్లో నిర్మించబడే రెండు సబ్ స్టేషన్లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం అని, గండుగులపల్లి మోడల్ సోలార్ విలేజ్ కి 23 కోట్ల రూపాయలు మరియు శంకుస్థాపన చేస్తున్న ఈ రెండు సబ్ స్టేషన్లకు 5 కోట్ల రూపాయలను డిప్యూటీ సీఎం



శాంక్షన్ చేశారు అని, దమ్మపేట మండలంలో పామ్ ఆయిల్ తోటలు ఎక్కువగా ఉండి లోడ్ ఎక్కువ పడి వ్యవసాయ రైతులకు అంతరాయంని గుర్తించి సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన కరెంట్ ఇచ్చేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నాము అన్నారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలతో పాటు అమలు చేయబోయే పథకాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి నూతన డివిజనల్ ఆఫీసు, నూతన కరెంట్ స్థంబాలు మరియు ఇండ్ల పై గల కరెంట్ లైన్ల తొలగింపు కూడా ఉత్తర్వులు జారీ చేశాం అని చెప్పి, నెల వ్యవధిలో మరోమారు అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో గల పలు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలకు వచ్చే పని ఉంది అని ముగించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగామయి, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్.పి రోహిత్ రాజు, ఎన్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి, అధికారులు, జూపల్లి రమేష్, వీరభద్రరావు, వాసం శ్రీను, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రమాదేవి రాంబాబు, కే.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, బొల్లికొండ ప్రభాకర్, కాకా రమేష్, పసుమర్తి పెద్దబాబు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వనమాల శ్రీనివాసరావు, అన్నవరపు నాగేంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస ఆధ్వర్యంలో పెద్ద ముప్పారం గ్రామంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభోత్సవం

ఈకాలం ఆదిలాబాద్

దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో బుధవారం బాలవికాస ఆధ్వర్యంలో దాతలు మేజర్ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ కందిమల్ల భరత్ బాబు సహాయంతో జలదానం ఏర్పాటు చేయడమైనది. గ్రామ సర్పంచ్ భరత్ బాబు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చుటకు జలదానం ఎంతో ఉపయోగపడుతుందని మెయిన్ సెంటర్ అయినటువంటి అంబేద్కర్ ఆటో స్టాండ్ వద్ద ఎంతో మంది వస్తూ ఉండేటువంటి కూడలిలో మన గ్రామం తరపున ఏర్పాటు చేయడశీ ఎంతో అభినందించదగినది అన్ని దానాలలో కన్నా నీళ్ల దానం ఎంత గొప్పదని అన్నారు బాల వికాస చేసేటి పలు కార్యక్రమాలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడుతున్నాయని బాలవికాస తరపున 200 గ్రామాలలో 200 చలివేంద్రాలను దాతల సహాయం ఏర్పాటు ఎంతో గొప్పదని బాలవికాస వ్యవస్థాపకులు బాల తెరిస్సా జింగ్రాస్ గారికి అభినందనలు తెలిపారు కార్యక్రమంలో విలేజ్ లీడర్ నాగలక్ష్మి, లీడర్స్ శిల్పా, పద్మ భవాని వెంకటమ్మ రాణి భద్రమ్మ లక్ష్మి శోభ




ఝాన్సీ, సాగర్, సంజీవ, వెంకన్న, ముత్తయ్య, సత్తయ్య, బాలవికాస ప్రతినిధులు కందునూరి సుకన్య, మార్గం శోభారాణి, చిలకామారి యాకలక్ష్మీ, వార్డ్ మెంబర్స్ లీడర్స్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149